# సమసమాజ స్వాప్నికుడు, ప్రపంచ మేధావి డా.బీఆర్ అంబేద్కర్

## ప్రముఖ ఎండో క్రైనాలజిస్ట్ డా. కావ్యచంద్ యాలమూడి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత దేశంలో అంతరాలు లేని సమాజం కోసం పోరాడిన యోధుడు, కులమతాల కుళ్ళును ఎండగట్టి, భారత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మనువాద భావజాలం నుండి విముక్తి కోసం ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రూపొందించిన భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడవడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని తెలంగాణ ప్రముఖ ఎండోక్రైనాజిస్ట్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏకైక మహిళా ఫిజీషియన్ డా. కావ్యచంద్ యాలమూడి అన్నారు. శుక్రవారం ఉదయం ఖమ్మంలో ప్రయివేటు హాస్పిటల్స్, డా.బీఆర్ అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో డా.కావ్యచంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బాబా సాహెబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ సమాజంలో పరిచయం అక్కర్లేని దేశం గర్వించదగ్గ మహోన్నత నేత అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాటి సమాజం నుండి అనేక అవమానాలు ఎదుర్కొన్నారని, పాఠశాలలో ఇతర కులాలకు చెందిన పిల్లలకు దూరంగా ఓ





గోనెపట్టా వేసుకొని పాఠాలు శ్రద్ధగా వినడం, ఎడ్ల బండి పై ప్రయాణం చేస్తుంటే తక్కువ కులమని బండి నుంచి దించివేయడం, నీటి కుళాయి దగ్గర మంచినీరు తాగుతుంటే ఇతర కులస్తులు ఆయనను దండించిన తీరు అంబేద్కర్ ను తీవ్రమైన వేదనకు గురిచేశాయని తెలిపారు. చిన్నతనంలోనే సమాజం నుండి అవమానాలు, ఛీదరింపులు, ఛీత్కారాలు ఆయన ఎదుర్కొన్నా రన్నారు. వాటన్నింటి పర్యవసా నంగానే ఆయన కులం,మతం యొక్క సంబంధాలు సమాజాభివృద్ధిపై వాటి ప్రభావాన్ని నిశితంగా పరిశీలించారని అందుకే ఆయన వివక్ష లేనటువంటి సమ సమాజాన్ని కోరుకున్నారని విశ్లేషించారు. అంబేద్కర్ పిఆర్వో సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావ్య హాస్పిటల్స్ ఖమ్మం డాక్టర్ కావ్య చంద్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, విరంచి డాక్టర్ కిరణ్ కుమార్, స్పర్శ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ రవీందర్ యలమూడి, ప్రసూన పాల్గొన్నారు.

**ఖమ్మం, కెరటం న్యూస్**

ప్రముఖ మానసిక వైద్యనిపుణులు, సంకల్ప గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డా.బండ్ల వీరేశ్వర్ అకాల మృతికి ఖమ్మంలోని పలువురు ప్రముఖులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాద్‌నుండి డా.వీరేశ్వర్ పార్ధీవ దేహాన్ని ఒక ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చిన సందర్భంగా ఖమ్మం నగర సమీపంలో వివిధ ప్రయివేటు ఆస్పత్రులకు చెందిన అంబులెన్స్‌లు భారీగా ఎదురేగి డా.వీరేశ్వర్ వాహనాన్ని ర్యాలీగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు డా.వీరేశ్వర్‌తో తమకు ఉన్న పరిచయాలను నెమరువేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. డా.వీరేశ్వర్‌కు నివాళులు అర్పించిన వారిలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.బాగం కిషన్‌రావు, డా.సురేష్, డా. కావ్యచంద్, యాలమూడి, డా.గంగరాజు, డా.చైతన్య, డా.రవికుమార్, డా.సీతారాం, రాకేష్, డా. ఎం.నీరజ, సీ స్టార్ సంకల్ప, మాతృశ్రీ హాస్పటల్స్ వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు భారీ సంఖ్యలో హాజరై డా.వీరేశ్వర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.